:: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (14.01.2021)

**01.** పల్లవి : కొలని దోపరికి గొబ్బిళ్ళో యదు ।
కుల స్వామికి (ని) గొబ్బిళ్ళో ॥ ॥ కొలని ॥

**02.** చరణం : కొండ గొడుగుగా గోవుల గాచిన ।
కొండొక శిశువుకు గొబ్బిళ్ళో ।
దుండగంపు దైత్యుల కెల్లను తల ।
గుండు గండనికి గొబ్బిళ్ళో ॥ ॥ కొలని ॥

**03.** చరణం : పాప విధుల శిశుపాలుని తిట్టుల ।
కోపగానికిని గొబ్బిళ్ళో ।
యేపున కంసుని యిడుమల బెట్టిన ।
గోప బాలునికి గొబ్బిళ్ళో ॥ ॥ కొలని ॥

**04.** చరణం : దండివైరులను తరిమిన దనుజుల ।
గుండె దిగులునకు గొబ్బిళ్ళో ।
వెండిపైడి యగు వేంకట గిరిపై ।
కొండలయ్యకును గొబ్బిళ్ళో ॥ ॥ కొలని ॥

\- - -